నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆర్కేపురం, అక్టోబర్ 25: 11కేవీ ఫీడర్ల పరిధిలోని విద్యుత్ తీగల మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సరూర్ నగర్ డీఈ కేకే రామకృష్ణ తెలిపారు. ముఖ్యంగా శారదనగర్ ఫీడర్ పరిధిలోని పోచ్చమ్మబాగ్, చౌడీ, బాపునగర్, శారదన గర్, శివాలయం టెంపుల్, కొదండరామ్‌న గర్, రెడ్డి బ్రదర్స్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి 11గంటల వరకు. శివాలయం ఫీడర్ పరిధిలోని సాయినగర్ కాలనీ, సత్యనారాయణపురం, సరీఫ్‌నగర్, శివాలయం, మూలరామ్‌రెడ్డి పార్కు పరి సర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి 11:30 వరకు. మోహనగర్ ఫీడర్ పరిధి లోని స్నేహపురి కాలనీ, టెలిఫోన్ కాలనీ, మోహన్‌నగర్, నాగోల్ పరిసర ప్రాంతాలు. పెద్దఅంబర్‌పేట్ ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధి లోని పెద్దఅంబర్‌పేట్ ఇండస్ట్రియల్ ఏరియా, సూర్యవంశీనగర్, పటాక బజార్, సాయికుటీర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు. లక్ష్మారెడ్డిపాలెం ఫీడర్ పరిధిలోని మైత్రీకుటీర్, లక్ష్మారెడ్డిపాలెం రోడ్డు నం.1,2,3,4, ఆర్కేపురం, లుంబినీ విల్లాస్, లక్ష్మారెడ్డిపాలెం పరిసర ప్రాంతాలు. డెంటల్ కళాశాల ఫీడర్ పరిధి లోని డీసీబీ బ్యాంక్, కమలానగర్ రోడ్డు నం.3,4, డెంటల్ కళాశాల పరిసర ప్రాంతాల్లో ఉదయం 11:30 నుంచి 12:30 వరకు. విద్యుత్‌నగర్ ఫీడర్ పరిధి లోని విజయపురి, లక్ష్మీనగర్, ఎస్‌బీఐ కాలనీ పరిసర ప్రాంతాల్లో ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు. రాక్‌టౌన్ ఫీడర్ పరిధిలోని చాణిక్య పురి, సాయినగర్ రోడ్డు నం,3,4,5,6,7, లలితనగర్, కోఆపరేటివ్ బ్యాంక్ కాలనీ, మల్లికార్జున్‌నగర్ పరిసర ప్రాంతాలు. లక్ష్మీ గనర్ ఫీడర్ పరిధిలోని ఎస్ఆర్ఎల్ కాలనీ, గౌడ్స్ కాలనీ, సత్యానగర్, గాయిత్రీపురం, సత్యనగర్, జనప్రియ పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 1:30 నుంచి 3గంటల వరకు. విజయపురి ఫీడర్ పరిధిలోని విజ యపురి, లక్ష్మీగనర్, బ్యాంక్ కాలనీ, టెలి ఫోన్ కాలనీ పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయింత్రం 4:30 వరకు విద్యుత్ సరఫరా నిలివేస్తున్నట్లు తెలి పారు.

ఆస్మాన్‌ఘడ్ పరిధిలో

సైదాబాద్, అక్టోబర్ 25: 11కేవీ దిల్‌సు ఖ్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 11.30గంటల వరకు, 11కేవీ శాలి వాహననగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు, 11కేవీ చంచ ల్‌గూడ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి 11.30 గంటల వరకు, 11కేవీ గడ్డి అన్నారం ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 1 నుంచి 1.30 గంటల వరకు విద్యుత్ సర ఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆస్మాన్‌ఘడ్ డివిజన్ డీఈ వినోద్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

యువత క్రీడల్లో రాణించాలి

● ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

బడంగ్‌పేట, అక్టోబర్ 25: యువత క్రీడ పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడలోని జీఎన్ఆర్ క్రికెట్ స్టేడియంలో తెలంగాణ చాంపియన్ ట్రోఫీ క్రికెట్ టెర్నమెంట్‌ను రంగారెడ్డి జిల్లా యువజన విభాగం మాజీ అధ్యక్షుడు మాధవరం నర్సింహా రావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, హైదరాబాద్ క్రికెట్ అసోసి యేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ రావు హాజరై ప్రారంభించారు. టోర్నమెంట్‌కు మొత్తం 32 టీమ్‌లు పాల్గొంటున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇలాంటీ క్రికెట్ పోటీలు పెట్టిన్నప్పుడు మాత్రమే క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభ తెలుస్తుం దన్నారు. మంచి క్రీడాకారులు కావాలంటే సాధనతో పాటు క్రమశిక్షణ, ఓపిక ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు నెవురి ధర్మేందర్ రెడ్డి, పాశం శ్రీధర్, బత్తుల నాగార్జున గౌడ్, గుర్రం శ్రీకాంత్ రెడ్డి, రమేశ్ కామేడి, నవీన్ సింగిడి, గొరిగే ప్రదీప్, ప్రశాంత్ రెడ్డి, నరేశ్ గౌడ్, మల్లి కార్జున్ తదితరులు ఉన్నారు.

గుర్రంగూడలో జీఎన్ఆర్ క్రికెట్ స్టేడియంలో క్రికెట్ టోర్నమెంట్‌ను టాస్ వేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. చిత్రంలో జగన్మోహన్ రావు

పాత పోచంపల్లి రోడ్డును పునరుద్ధరింపజేయాలి

మన్సూరాబాద్, అక్టోబర్ 25: పాత పోచంపల్లి రోడ్డును పునరుద్ధరింపజేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. ఆటోనగర్‌లోని క్రీడాలో పోచంపల్లి జడ్‌పీ రోడ్డుకు అడ్డుగా నిర్మించిన ప్రహరీగోడను తొలగింపజే సేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం క్రీడా డైరెక్టర్ వినోద్‌కుమార్‌సింగ్‌ను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన్సూ రాబాద్, ఆటోనగర్ డంపింగ్ యార్డు పక్క నుంచి పోచంప ల్లికి వెళ్లే జడ్‌పీ రోడ్డును మూసి వేయడం వలన ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డు మార్గం అటవీశాఖ పరిధిలో ఉందనే కారణంగా క్రీడా విభాగం వారు అడ్డుగా గోడ నిర్మించడంతో రహదారి మూత పడిందన్నారు. రోడ్డును తిరిగి పునరుద్ధరించాలని పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించినప్పటికీ ఇప్పటి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. సంబంధిత అధికారులు చేపట్టిన విచారణలో గోడను కట్టి మూసి వేసిన రహదారి సంవత్సరాల తరబడి ప్రజలు వినియోగించిన రోడ్డుగా తేలిం దన్నారు. ప్రజా రవాణ వ్యవస్థకు అడ్డుగా ఉన్న గోడను తొల గించి ట్రాఫిక్ నియంత్రణకు సంబంధిత అధికారులు సహక రించాలన్నారు. రోడ్డు పునరుద్ధరణ వలన ప్రజలు నేరుగా ఔవుట్ రింగ్‌రోడ్డుకు చేరుకునే అవకాశం లభించడంతో పాటు ఎల్బీనగర్ చౌరస్తా, సుష్మ చౌరస్తా, హయత్‌నగర్‌లో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. విష యాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరింపజే సేందుకు కృషి చేస్తానని క్రీడా డైరెక్టర్ వినోద్‌కుమార్ సింగ్ ఎమ్మెల్యేకు హామీనిచ్చారు.

పాత పోచంపల్లి రోడ్డు పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని క్రీడా డైరెక్టర్ వినోద్‌కుమార్‌సింగ్‌కు వివరిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎమ్మెల్యే బలాలను సన్మానిస్తున్న తిరుమల హిల్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు

పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి

సైదాబాద్, అక్టోబర్ 25: పెండింగ్ సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తానని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల తెలిపారు. శుక్ర వారం సైదాబాద్ డివిజన్ పరిధిలోని తిరు మల హిల్స్‌లోని మాజీ నగర మేయర్, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి నివాసంలో జరిగిన రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశానికి సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్ రెడ్డి, ఎమ్మెల్యే బలాల హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో అనేకమంది ధనవంతులు, విద్యావంతులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు నివా ముంటున్నారని, ఇక్కడ అన్ని సమస్యలను పరిష్కరించటం జరిగిందని, కొద్దిపాటి సమ స్యలు ఏమైనా ఉంటే వాటిని పరిష్కరించటా నికి కృషి చేస్తానని తెలిపారు. తిరుమల హిల్స్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షు డిగా ఎన్నికైన తీగల కృష్ణారెడ్డిని అభినందిం చారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ కార్పొ రేటర్ కొత్తకాపు అరుణారవీందర్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సెక్రటరీ నరసింహా రెడ్డి, ట్రెజరర్ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ అర్జున్ సంతోష్‌రెడ్డి, సురేంద్రనాథ్, కళ్యాణ్, ప్రభాకర్ రెడ్డి, యాదగిరిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, విజ యానందరెడ్డి, రాంరెడ్డి, జిట్టా సురేందర్ రెడ్డి, డాక్టర్ సీఎన్ రెడ్డి, సాయిబాబా, సత్యం, కోటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణికాలనీలో బెల్ట్ షాపులను తొలగించాలి

సైదాబాద్, అక్టోబర్ 25: సింగరేణికాలనీలో బెల్ట్ షాపులను తొలగించాలని, గంజాయిని అరికట్టాలని కోరుతూ సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ కె.రాఘవేంద ర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. స్థానికంగా బెల్ట్‌షాపుల ద్వారా మద్యం విచ్చలవిడిగా అమ్మ డంతో తరుచూ గొడవలు జరుగుతున్నాయని, అదే విధంగా మత్తు పదార్థాలు కూడా విక్రయి స్తున్నారని తెలిపారు. మద్యం, గంజాయి నుంచి పిల్లల భవిష్యత్తును కాపాడాలని, సీసీ కెమె రాలను ఏర్పాటుచేసి, బెల్ట్‌షాపులను నిర్వహిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకొని, బస్తీలో ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు షేక్ మహమూద్, ఏఐటీయూసీ ఆటో యూనియన్ నాయకులు జంగయ్య, శ్యామ్ హుస్సేన్, అలీ, నాగరాజు, షఫీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదానం చేస్తున్న విద్యార్థులు, చిత్రంలో కళాశాల అధ్యాపకులు, లయన్స్ క్లబ్ సభ్యులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

హయత్‌నగర్, అక్టోబర్ 25: హయత్‌న గర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) యూనిట్-1, యూనిట్ -2, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 సంయుక్తంగా విద్యార్థులకు రక్తదాన శిబిరం, హెల్త్ చెకప్‌ను శుక్రవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జ్యోత్స్నప్రభ ప్రారంభించి మాట్లా డుతూ.. రక్తదానం చేయడం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని, రక్తదానం చేయడం ద్వారా ఎలాంటి నష్టం లేదని తెలి పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ విడిజి-1 గవర్నర్ డాక్టర్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. రక్త దానం చేయడం ద్వారా ప్రాణధాతలు కావ చ్చని, యువతీయువకులు, విద్యార్థులు, వలంటీర్లు మూడు నెలల విరామంతో ఎన్ని సార్లయినా రక్తదానం చేయవచ్చని సూచిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకుల బృందం, లయన్స్ క్లబ్ సభ్యులు, విద్యా ర్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాలల సత్తా చూపిస్తాం

- ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం
- మాలల జనాభా నిష్పతి ఎంతో ప్రభుత్వం తేల్చాలి
- తక్కువ జనాభా అంటూ దుష్ప్రచారం
- కులగణన చేయకుండా ముందుకెళ్తే.. ధర్మయుద్ధం తప్పదు
- సమతా భవన్‌లో మాల సంఘాల సమావేశంలో నేతల హెచ్చరిక

బడంగ్‌పేట, అక్టోబర్ 25: మాలల సత్తా ఏమిటో ప్రభుత్వాలకు, రాజకీయ పార్టీలకు రుచి చూపిస్తామని విశ్రాంత శాస్త్రవేత్త రాజే శ్వర్‌రావు అన్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ గాయత్రీ నగర్ సమతా భవనంలో మాల సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. మాలల జనాభా తక్కువంటూ దుష్ప్రచారం చేస్తే తరిమికొడతామని ఆయన హెచ్చరిం చారు. తప్పుడు ప్రచారం మానుకోవాలని అన్నారు. నవంబర్ 10న ఎస్సీ వర్గీకరణ నను నిరసిస్తూ నగరంలో సభను ఏర్పాటు చేస్తామన్నారు. మాలల ఐక్య సంఘటన కమిటీ పిలుపు మేరకు సభను విజయ వంతం చేయడానికి సన్నాహక సమావేశాలు నిర్వహించాలన్నారు. మాలల జనాభా నిష్ప త్తిని తేల్చిన తర్వాతే వర్గీకరణ అంశాన్ని ప్రస్తావించాలని డిమాండ్ చేశారు. 30 ఏండ్ల కిందటి లెక్కలను ఎలా పరిగణలోకి తీసు కుంటారని ప్రశ్నించారు. ప్రస్తుతం మాలల స్థితిగతులపై అధ్యయనం చేయాలని ప్రభు త్వానికి సూచించారు. ఈ అంశంలో పక్ష పాతం లేకుండా ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలని కోరుతున్నామని తెలి పారు. ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే మహార్ సైన్యం స్ఫూర్తిగా మాలలు ధర్మ యుద్ధం చేయడం ఖాయమని హెచ్చరిం చారు. వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీలో ప్రతి మాల భాగస్వామి కావాలని ఈ సంద ర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గజ్జల రాంచం దర్, విశ్రాంత బ్యాంక్ మేనేజర్ సత్యనారా యణ, చవ్వ శ్రావన్‌కుమార్, యంగల యాదగిరి, రాజలింగం, నర్సింగ్‌రావు, కోటే శ్వర్‌రావు, మేకల పాండు, సూరి బాబు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

జిల్లెలగూడ గాయత్రీనగర్‌లోని సమతా భవనంలో మాల సంఘాల నేతల సమావేశంలో మాట్లాడుతున్న ప్రతినిధులు

ఎన్టీఆర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ ప్రహరీగోడ పక్కన పేరుకుపోయిన చెత్తాచెదారం

పడకేసిన పారిశుధ్యం

● ఎన్టీఆర్‌నగర్‌లో విజృంభిస్తున్న జ్వరాలు ● పట్టించుకోని అధికారులు

ఆర్కేపురం, అక్టోబర్ 25: ఆర్కేపురం డివి జన్ ఎన్టీఆర్‌నగర్‌లో పారిశుధ్యం పడకేసింది. దీంతో ప్రజలు జ్వరాల బారిన పడుతు న్నారు. మలేరియా, టైఫాయిడ్, డెంగీ బారిన పడి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. ఎన్టీ ఆర్‌నగర్‌లో ఎక్కడపడితే అక్కడ చెత్త ఉండ టంతో పారిశుధ్య సిబ్బంది సకాలంలో వ్యర్థా లను తొలగించకపోవడంతో దోమలు విజృం భిస్తున్నాయి. ఎన్టీఆర్‌నగర్‌లో ఎక్కువ శాతం పేద ప్రజలే నివసిస్తారు. పేద ప్రజలు నివ సించే బస్తీలపై అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు చిన్నచూపు స్తున్నారని స్థాని కులు ఆరోపిస్తున్నారు. దోమల నివారణ కోసం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. మటన్ సెంటర్ నిర్వాహకులు సైతం వ్యర్థాలను తెచ్చి అక్కడ వేస్తుడటంతో కుక్కలు అక్కడకు చేరి రాత్రి సమయంలో అటుగా వెళ్లే వారిపై దాడికి పాల్పడుతు న్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికా రులు, సిబ్బంది స్పందించి ప్రతి రోజు క్రమం తప్పకుండా చెత్తను తరలించి ప్రజలను రోగా లబారి నుండి కాపాడలని కోరుతున్నారు.

ప్రభుత్వ పాఠశాల భూమిని పరిరక్షించండి

మన్సూరాబాద్, అక్టోబర్ 25: రెవెన్యూ, విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వలన అన్యా క్రాంతం అవుతున్న ప్రభుత్వ పాఠశాల భూమిని పరిరక్షించేందుకు చర్యలు తీసుకో వాలని కోరుతూ శుక్రవారం బండ్లగూడ ప్రాథ మిక పాఠశాల పరిరక్షణ సమితి సభ్యులు టీ పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌ డ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా పాఠశాల పరిరక్షణ సమితి సభ్యులు మాట్లాడుతూ.. 1998వ సంవత్సరంలో బండ్లగూడ గ్రామంలోని సర్వే నం. 36/6లో ఎకరం ప్రభుత్వ భూమిని పాఠశాల కోసం కేటాయించడం జరిగిందన్నారు. పాఠశాల భవన నిర్మాణ పనులు జరుగుతుండగా సదరు భూమి సర్వే నం. 36/3లో ఉందని.. స్థలం తమకే చెందుతుందని కొందరు వ్యక్తులు కోర్టును ఆశ్రయించారన్నారు. నాటి తాసీల్దార్ సర్వే చేపట్టి ప్రభుత్వ పాఠశాలకు కేటాయించిన భూమి సర్వేనం. 36/6కు చెందిన ప్రభుత్వ భూమి అని కోర్టుకు నివేదిక అందజేయడం జరిగిందన్నారు. తాసీల్దార్ ఇచ్చిన నివేదిక ఆధారంగా సదరు స్థలాన్ని ప్రభుత్వ భూమిగా పేర్కొంటు కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. సదరు ప్రైవేటు వ్యక్తులు జిల్లా కోర్టును ఆశ్రయించి స్టేటస్‌కో తీసుకురావ డంతో పాఠశాల నిర్మాణ పనులు అర్ధాంత రంగా నిలిచిపోయాయన్నారు. ఈ విష యంపై జిల్లా కోర్టులో కేసు నడుస్తుండగా సదరు ప్రైవేటు వ్యక్తులు కోర్టు తీర్పు తమకు అనుకూలంగా వచ్చిందని ఈనెల 21న జేసీ బీలను తీసుకువచ్చి నిర్మాణంలో ఉన్న పాఠ శాల భవనాన్ని, ప్రహరీగోడను కూల్చివేశారని తెలిపారు. కోర్టులో కేసు నడుస్తున్న సమ యంలో రెవెన్యూ అధికారులు, విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం వలనే కోట్లాది రూపాయల స్థలం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిందని ఆరోపించారు. కోర్టు తీర్పుపై ఇప్పటి వరకు రెవెన్యూ, విద్యాశాఖ అధికారులు అప్పీల్ చేయకపోవడం వెనుక అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయని తెలి పారు. విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి సర్వేనం. 36/6కు చెందిన ఎకరం ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని పరిరక్షించాలని పీ పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ ప్రాథ మిక పాఠశాల పరిరక్షణ సమితి సభ్యులు సహదేవ్‌గౌడ్, పంగ గౌతమ్, మెట్టు రవీంద ర్‌గౌడ్, గడ్డం రామారావుగౌడ్, భవానీశం కర్, శ్రీనివాసచారి, పాండుగౌడ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

టీ పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న బండ్లగూడ ప్రాథమిక పాఠశాల పరిరక్షణ సమితి సభ్యులు

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మేయర్

బడంగ్‌పేట, అక్టోబర్ 25: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ మామిడిపల్లిలో సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్లు యాతం పవన్‌కుమార్, సుక్క శివ కుమార్, డీఈ జ్యోతితో కలిసి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తి చేయిస్తామని తెలిపారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయించాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఉన్నారు.

ఆర్యవైశ్యులు అన్నిరంగాల్లో రాణించాలి

సురేశ్ గుప్తాకు నియామక పత్రాన్ని అందజేస్తున్న అమరవాది లక్ష్మీనారాయణ, చింతల రవికుమార్ తదితరులు

వనస్థలిపురం, అక్టోబర్ 25: ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహా సభ నూతన అధ్యక్షుడిగా గందే సరేశ్ గుప్తా ఎన్నికయ్యారు. శుక్రవారం వనస్థలిపురంలోని కన్యకాపరమేశ్వరి దేవాలయంలో కమిటీ ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవాది మాట్లాడుతూ.. వ్యాపారంతోపాటు విద్యా, రాజకీయ రంగాల్లో కూడా ముందుకు సాగాలన్నారు. వైశ్యులకు అన్ని పార్టీలు తగిన రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వాలన్నారు. పేదలను ఆదుకునేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు తాడేపల్లి వెంకటేశం, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గణేశ్‌గుప్తా, మహాసభ పొలిటికల్ చైర్మన్ చింతల రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి అర్థం లక్ష్మయ్య, బిళ్లకంటి కిరణ్, రవీందర్, శంకర్, రంగయ్య, జయరాములు, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

పులిమామిడిలో విద్యార్థులను అభినందిస్తున్న ప్రాధానోపాధ్యాయులు

కందుకూరు, అక్టోబర్ 25: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని మండల పరిధిలోని పులి మామిడి ప్రభుత్వ జిల్లా పరిషత్ ప్రాధానోపాధ్యా యుడు రవీందర్‌రెడ్డి తెలిపారు. 68వ ఎస్‌జీఎఫ్. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్ అండర్-17 బాలుర విభాగంలో భాగంగా రంగారెడ్డి జిల్లా పరి ధిలోని మోకిల్ల క్రీడా ప్రాంగణంలో జరిగిన వాలీ బాల్ పోటీల్లో విద్యార్థులు కొర్ర రాహుల్, పట్లావత్ తరుణ్, పాపగల్ల కార్తీక్ జిల్లాలో మొదటి స్థానం సాధించారు. విజేతలను పాఠశాలలో హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు అభినందిచి.. సన్మానిం చారు. పీఈటీ స్వామి, ఉపాధ్యాయులు బుచ్చయ్య గుప్తా, శ్రీనివాసులు, స్టాన్లీ, జయ, శ్రీవిద్య, చెన్నయ్య, రామలు, రామారావు, ప్రసన్న, శిరీష, సత్యనారాయణ, వాణిశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ విశ్రాంత ఉద్యోగి నాగమణి సహకారంతో మోహన్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కట్ట అంజనేయులు, విద్యార్థులకు సీలింగ్ ఫ్యాన్లు అందజేస్తున్న కొమర్రాజు ఫౌండేషన్ వ్యవస్థాప కుడు కొమర్రాజు జ్ఞానకుమార్ తదితరులు. - ఎల్బీనగర్, అక్టోబర్ 25

సీసీ రోడ్ల ఏర్పాటుకు కృషి

హయత్‌నగర్, అక్టోబర్ 25: డివిజన్‌లోని మిదాని కాలనీలో వీలైనంత త్వరగా సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మిదాని కాలనీలో కాలనీవాసులు ఏర్పాటు చేసిన సమావేశా నికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో పూర్తిస్థాయిలో భూగర్భ డ్రైనేజీ పైపులైన్ ఏర్పాటు చేశామని తెలిపారు. వీలైనంత త్వరగా సీసీ రోడ్లు ఏర్పాటుకు చర్యలు చేప డుతామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, సంక్షేమ సంఘం సభ్యులు అంజయ్య గౌడ్, గోపాల్‌రెడ్డి, నరసింహ, జగన్నాథ్, రాజశేఖర్‌రెడ్డి, కృష్ణ, కాలనీవాసులు పాల్గొన్నారు.

మాదిగల ధర్మయుద్ధ మహాసభను జయప్రదం చేయండి

సైదాబాద్, అక్టోబర్ 25: మాదిగల ధర్మయుద్ధ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ రెడ్డపాక శరత్‌కుమార్ మాదిగ ఆధ్వర్యంలో యాకుత్‌పురా నియోజకవర్గం ఎంఆర్‌పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజ రైన హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు టీవీ నర్సింహారావు మాట్లా డుతూ.. అసెంబ్లీ సాక్షిగా దేశంలో వర్గీకరణను మేము మొదట అమలు చేస్తామని, అన్ని నోటిపికేషన్లకు వర్తించేలా ఆర్డినెన్స్ తెచ్చి ఉద్యోగాలను భర్తీచేస్తామని మాట ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మాట తప్పారని అన్నారు. ఈనెల 30న జరిగే మాదిగల ధర్మయుద్ధ జిల్లా మహాసభను జయప్రదం చేయడానికి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీ ఎస్ నాయకులు మంద ఆంజనేయులు, భూమయ్య, రాంచం దర్, యాదగిరి, శంకర్, అంజయ్య, మునేశ్, వెంకటస్వామి, రమేశ్, లక్ష్మి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

కరాటే, కుంగ్‌ఫూ టోర్నమెంట్‌ను విజయవంతం చేయండి

ఎల్బీనగర్, అక్టోబర్ 25: విక్టరీ షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 27న హన్మ కొండ జిల్లా కాజీపేట్‌లో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే, కుంగ్‌ఫూ టోర్నమెంట్‌ను విజయ వంతం చేయాలని విక్టరీ షోటోకాన్ కరాటే సంస్థ వ్యవస్థాపకుడు రంగు మల్లికార్జున్‌గౌడ్, అధ్యక్షుడు ఎం.సత్యనారాయణ కోరారు. కాజీపేట్ దర్గా వద్ద పద్మశాలీ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం కరాటే మాస్టర్ జి.నర్మదా విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించే పోటీలకు పెద్ద సంఖ్యలో కరాటే క్రీడాకారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి కరాటే, కుంగ్‌ఫూ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని తెలి పారు.